TELUGU NEWS TIMES
# తెలుగు న్యూస్ టైమ్స్
జాతీయ దిన పత్రిక

సంపుటి : 3 | సంచిక : 258 | గురువారం 9 జనవరి 2025 | పేజీలు : 4 | వెల రూ. 3 | ఎడిటర్ : సిహెచ్. ముకుంద రావు | 9043514736, 9840467131 | online E-paper

J.M.Nayudu
Cell: 91 9840066999
SCCI
Sai Charan Comfort Inn
(Luxury Service Apartments)
Plot No. 1286 & 1345, 5th Street, Golden Colony, Anna Nagar West Extn., Mugappair, Chennai-50.
Mobile : +91 9840089859, E-mail : saicomfortinn@gmail.com




## 14 నుంచి 'చెన్నై సంగమం-నమ్మ ఊర్ తిరువిళా'

**విల్లివాకం న్యూస్:** 'చెన్నై సంగమం-నమ్మ ఊర్ తిరువిళా' అనే గొప్ప ఉత్సవం గత 3 సంవత్సరాలుగా చెన్నైలో జనవరి మాసం ప్రారంభంలో పొంగల్ రోజులలో జరుగుతుంది. గ్రామాల్లో పొంగల్ పండుగను ఘనంగా జరుపుకుంటారు. తమిళుల సంప్రదాయం, సంస్కృతి, సంప్రదాయాలను అనుసరిస్తూ ఇప్పటికీ గ్రామీణ ప్రాంతాల్లో జానపద కళలు ప్రదర్శించబడుతున్నాయి. గ్రామాల్లో యుగ యుగాలుగా జరుగుతున్న జానపద కళారూపాలు నేటి యువతకు, చిన్నారులకు తెలియకుండా పోతున్నాయి. ముఖ్యంగా చెన్నై వంటి పట్టణ ప్రాంతాల్లో నివసించే పిల్లలు జానపద కళలను చూసే అవకాశం లేదు. నేటి యువ సమాజానికి తమిళుల సంస్కృతి మరియు సంప్రదాయాలను వివరించడానికి "నమ్మ ఊర్ తిరువిళా' చెన్నైలో ఈనెల 14వ తేదీ నుంచి 17వ తేదీ వరకు నిర్వహించనున్నారు. ముందుగా ఈ ఉత్సవాన్ని ముఖ్యమంత్రి ఎం.కె.స్టాలిన్ 13వ తేదీ (సోమవారం) సాయంత్రం 6 గంటలకు కిల్పాక్కం పూందమల్లి హైవేపై ఉన్న ఏకాంబరేస్వరర్ ఆలయ మైదానంలో ప్రారంభించనున్నారు. ఉత్సవాలకు అందరూ తరలి రావాల్సిందిగా ఎంపి కనిమొళి ఆహ్వానించారు.

## మహిళల రక్షణపై మాకు పాఠాలు బోధించవద్దు : స్టాలిన్

**విల్లివాకం న్యూస్:** మహిళల రక్షణపై తమకు ఎవరు పాఠాలు బోధించాల్సిన పనిలేదని ముఖ్యమంత్రి ఎం.కె స్టాలిన్ తెలిపారు. తమిళనాడు అసెంబ్లీ సమావేశాల్లో 3వ రోజైన బుధవారం అన్నా యూనివర్సిటీ విద్యార్థినిపై జరిగిన అత్యాచారానికి సంబంధించి విపక్షాలు తీసుకొచ్చిన సావధాన తీర్మానాన్ని ఆమోదించి, దానిపై చర్చ జరిగింది. ఈ సావధాన తీర్మానంపై ముఖ్యమంత్రి ఎం.కె.స్టాలిన్ స్పందించారు. తమిళనాడులో మహిళలకు భద్రత లేదని చౌకబారు రాజకీయాలు చేయకూడదు. డిఎంకె ప్రభుత్వాన్ని అప్రతిష్టపాలు చేసేందుకు కొందరు చేసే ప్రయత్నాలను అడ్డుకుంటామన్నారు. విద్యార్థినులను బెదిరించి వారి చదువును చెడగొట్టవద్దు. ఆధారాలు ఉంటే ప్రత్యేక దర్యాప్తు



బృందానికి సమర్పించండి. మహిళలపై జరుగుతున్న నేరాలను ఉక్కు పిడికిలితో అణచివేద్దాం. అన్నా యూనివర్సిటీ కేసులో అరెస్టయిన జ్ఞానశేఖరన్ డీఎంకేకు చెందినవాడు కాదు. డిఎంకె మద్దతుదారు మాత్రమే. డీఎంకేకు చెందిన వారైనా చర్యలు తప్పవని అన్నారు.



## తొక్కిసలాటలో ఐదుగురు భక్తుల మృతి 2లో

## తిరువనంతపురం - బనారస్ మధ్య ప్రత్యేక రైలు

**గిండి న్యూస్:** దక్షిణ రైల్వే విడుదల చేసిన ఒక పత్రికా ప్రకటనలో...... వచ్చే నెల (ఫిబ్రవరి) 13 నుంచి 26 వరకు ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్ లోని త్రివేణి సంగమం వద్ద మహా కుంభమేళా జరగనుంది. కోయంబత్తూరు మీదుగా తిరువనంత పురం మరియు బనారస్ మధ్య ప్రత్యేక రైలును నడుపుతున్నారు. దీని ప్రకారం, తిరువనంతపురం-బనారస్ ప్రత్యేక రైలు (నం:-06007) తిరువనంతపురం ఫిబ్రవరి 18 మరియు 25వ తేదీలలో (మంగళవారం) మధ్యాహ్నం 2 గంటలకు బయలుదేరి గురువారం రాత్రి 9.50 గంటలకు బనారస్ స్టేషన్‌కు చేరుకుంటుంది.రివర్స్‌లో, బనారస్-తిరువనంతపురం ప్రత్యేక రైలు (నం:-06008) 21 మరియు 28వ తేదీలలో (శుక్రవారం) సాయంత్రం 6.05 గంటలకు బనారస్‌లో బయలుదేరి ఆదివారం రాత్రి 11.55 గంటలకు తిరువనంతపురం చేరుకుంటుంది.ఈ రైలు కొల్లాం,



కాయంకుళం, మావెలిక్కరై, సెంగన్నూర్, తిరువళ్ల, కొట్టాయం, ఎర్నాకులం టౌన్, అలువా, త్రిసూర్, పాలక్కాడ్, కోయంబత్తూరు, తిరుపూర్, ఈరోడ్, సేలం, జోలార్‌పేట్, కాట్పాడి, అరక్కోణం, పెరంబూర్, కూటూరు, నెల్లూరు, ఒంగోలు, దేనాలికి వెళుతుంది. , వరంగల్, జబల్పూర్, పాట్నా, మాణిక్పూర్ మరియు మిర్జాపూర్ వంటి స్టేషన్లలో ఆగుతుంది.



## చంద్రబాబు నిర్దేశించిన లక్ష్యాల సాధనకుకలసి పనిచేద్దాం 4లో

## ఇంటర్ విద్యలో సంస్కరణలు

**అమరావతి:** రాష్ట్రంలో ఇంటర్ విద్యలో జాతీయ విద్యా విధానం-2020కి అనుగుణంగా సంస్కరణలను అమలు చేయనున్నారు. ఇప్పటికే పాఠశాల విద్యలో సీబీఎస్ఈ విధానంలో ఎన్సీఈఆర్టీ పాఠాలను బోధిస్తుండగా, ఈ విద్యా సంవత్సరం నుంచి పదో తరగతిలో సైతం సీబీఎస్ఈ విధానంలోకి మారింది. 2025 మార్చిలో పదో తరగతి పరీక్షలు రాసే విద్యార్థులకు అనుగుణంగా 2025%-%26 విద్యా సంవత్సరం నుంచి ఇంటర్ విద్యలో ఎన్సీఈఆర్టీ సిలబస్‌ను ప్రవేశ పెట్టనున్నట్టు ఇంటర్ విద్యా మండలి కార్యదర్శి కృతికా శుక్లా వెల్లడించారు. జాతీయ విద్యా విధానాలను అనుసరిస్తున్న నేపథ్యంలో ఇంటర్ మొదటి ఏడాది విద్యార్థులకు బోర్డు పరీక్షలను రద్దు చేసి, సాధారణ వార్షిక పరీక్షలు నిర్వహించాలనే ప్రతిపాదనలు చేశామన్నారు. ఈ అంశంపై విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, విద్యావేత్తల సూచనలు, సలహాలు అందించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. బోర్ట్ ఆఫ్ ఇంటర్మీడియట్ వెబ్‌సైట్‌లో అభిప్రాయాలను వెల్లడించాలని కోరారు. ఇంటర్ విద్యలో తీసుకురానున్న విద్యా సంస్కరణలపై బుధవారం తాడేపల్లిలోని బోర్డు కార్యాలయంలో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో ఆమె ఈ మేరకు వివరాలు వెల్లడించారు. ఇంటర్మీడియట్ విద్యా



వ్యవస్థలో తీసుకువచ్చే సంస్కరణల ఫలితాలు 10 లక్షల మంది విద్యార్థుల జీవితాలకు సంబంధించిన అంశమని, అందుకే విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యావేత్తల సూచనలు కోరుతున్నట్టు చెప్పారు. ప్రతిపాదిత సంస్కరణలనువెబ్‌సైట్‌లో ఉంచామని.. సూచనలు, అభ్యంతరాలను జనవరి 26వ తేదీలోగా మెయిల్ చేయాలన్నారు.

**వచ్చే విద్యా సంవత్సరం నుంచి సీబీఎస్ఈ సిలబస్**

ప్రస్తుతం అమల్లో ఉన్న ఇంటర్మీడియేట్ సిలబస్ కొన్ని సంవత్సరాలుగా మార్చలేదని, వచ్చే విద్యా సంవత్సరం నుంచి కొత్త సిలబస్‌ను అందు బాటులోకి తేనున్నట్టు కృతికా శుక్లా వెల్లడించారు. దేశ వ్యాప్తంగా 15కు పైగా రాష్ట్రాల్లో ఇంటర్ విద్యలో ఎన్సీఈఆర్టీ పాఠ్య పుస్తకాలను ప్రవేశపెట్టా యన్నారు. విద్యా రంగంలో అనుభవం గల నిపుణులతో ప్రతి సబ్జెక్టుకు ఒక నిపుణుల కమిటీ చొప్పున 14 కమిటీలను వేశామన్నారు.

# తొక్కిసలాటలో ఐదుగురు భక్తుల మృతి



- తిరుపతిలో పెనువిషాదం
- వైకుంఠ ద్వార దర్శన టోకెన్ల కోసం తోపులాట
- అస్వస్థతతో మరో మహిళ మృతి

**తిరుపతి:** తిరుపతిలోని వైకుంఠ ద్వార దర్శన టోకెన్ల కేంద్రాల వద్ద జరిగిన తొక్కిసలాటలో ఐదుగురు భక్తులు మరణించారు. మరో 48 మంది క్షతగాత్రులు తిరుపతిలోని రుయా, స్విమ్స్ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. మృతుల్లో నలుగురు మహిళలు, ఒక పురుషుడు ఉన్నారు. వీరిని నర్సీపట్నానికి చెందిన బుద్దేటి నాయుడు బాబు (51), విశాఖపట్నానికి చెందిన రజిని (47), లావణ్య (40), శాంతి (34), కర్ణాటకలోని బళ్లారికి చెందిన నిర్మల (50)లుగా గుర్తించారు. అంతకు ముందే శ్రీనివాసం వద్ద ఏర్పాటు చేసిన కేంద్రం వద్ద అస్వస్థతకు గురై తమిళనాడులోని సేలం ప్రాంతానికి చెందిన మల్లిగ (49) అనే మహిళ మృతి చెందినట్లు కలెక్టర్ వెంకటేశ్వర్ తెలిపారు.

వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకుని తిరుమల శ్రీవారి వైకుంఠ ద్వార దర్శనం కోసం.. తిరుపతిలో 8 కేంద్రాల వద్ద స్లాటెడ్ సర్వదర్శనం (ఎస్ఎస్డీ) టోకెన్ల జారీకి తితిదే అధికారులు ఏర్పాట్లు చేశారు. ఈ నెల 10, 11, 12 తేదీలకు సంబంధించి మొత్తం 1.20 లక్షల టోకెన్లు జారీ చేయనున్నట్లు ప్రకటించారు. 9వ తేదీ (గురువారం) ఉదయం 5 గంటలకు టోకెన్ల జారీ ప్రక్రియ ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. దీంతో బుధవారం ఉదయం నుంచే రాష్ట్రంతోపాటు పొరుగునున్న తమిళనాడు, తెలంగాణ, కర్ణాటకల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు ఈ కేంద్రాల వద్దకు చేరుకున్నారు. బుధవారం సాయంత్రానికి భారీ సంఖ్యలో పోగయ్యారు. మొత్తం నాలుగు ప్రాంతాల్లో (జీవకోన, బైరాగిపట్టెడ, శ్రీనివాసం, అలిపిరి) తొక్కిసలాట జరిగింది. తొలుత జీవకోన వద్ద ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వద్ద స్వల్ప తోపులాట చోటుచేసుకుంది. రాత్రి ఏడు గంటల సమయంలో భక్తులు ఒక్కసారిగా క్యూలైన్లలోకి ప్రవేశించబోయారు. పోలీసులు అడ్డుకునేందుకు ప్రయత్నించినా తోసుకుంటూ లోపలికి వెళ్లే క్రమంలో తోపులాట జరిగింది. ఎస్పీ సుబ్బారాయుడు అక్కడికి వెళ్లి పరిస్థితిని అదుపులోకి తెచ్చారు.

జీవకోన వద్ద పరిస్థితి అదుపులోకి వచ్చిందని భావిస్తుండగానే ఉదయం నుంచి పెద్ద సంఖ్యలో కేంద్రం వద్దకు భక్తులు చేరుకోవడంతో అధికారులు వారిని పక్కనే ఉన్న శ్రీపద్మావతి పార్కులోకి అనుమతించారు. రాత్రి 8.15 గంటల సమయంలో పార్కులో ఉన్న ఒక వ్యక్తి అస్వస్థతకు గురవడంతో ఆయనకు వైద్యం అందించేందుకు అధికారులు గేట్లు తెరవబోయారు. క్యూలైన్లలోకి వదిలేందుకే గేట్లు తెరుస్తున్నారని భావించిన కొందరు ఒక్కసారిగా దాన్ని బలంగా తోసుకుని ముందుకెళ్లే ప్రయత్నం చేశారు. ఒక్కసారిగా పెద్ద సంఖ్యలో భక్తులు తోసుకుంటూ రావడంతో చాలామంది కిందపడిపోయారు. ఊపిరాడక పలువురు తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. పోలీసులు క్షతగాత్రులను అంబులెన్సుల్లో రుయా, స్విమ్స్ ఆసుపత్రులకు తరలించారు. ఆసుపత్రికి వెళ్లే సమయానికే నలుగురు మృతి చెందినట్లు వైద్య అధికారులు పేర్కొన్నారు. బైరాగిపట్టెడ వద్ద జరిగిన ఘటనలోనే ఆరుగురు చనిపోవడం గమనార్హం. విషయం తెలిసిన వెంటనే తితిదే ఈఓ శ్యామలరావు, జేఈఓలు వీరబ్రహ్మం, గౌతమి, ఎస్పీ సుబ్బారాయుడు, నగరపాలక సంస్థ కమిషనర్ మౌర్య ఘటనాస్థలానికి చేరుకుని సహాయ కార్యక్రమాలను పర్యవేక్షించారు.

**40 మందికి గాయాలు**

తొక్కిసలాటలో మరో 40 మంది భక్తులకు గాయాలయ్యాయి. వారికి రుయా, స్విమ్స్ ఆసుపత్రుల్లో చికిత్స అందించారు. ఆసుపత్రుల వద్ద అంబులెన్సుల మోత, క్షతగాత్రుల బంధువుల రోదనలతో రుయా ఆసుపత్రి ప్రాంగణం వద్ద దయనీయ పరిస్థితి నెలకొంది. ఆసుపత్రికి తీసుకువచ్చి చికిత్స అందించే సమయంలో క్షతగాత్రుల హాహాకారాలను విని, అక్కడున్న వారంతా చలించిపోయారు. తిరుపతి జిల్లా కలెక్టర్ ఎస్.వెంకటేశ్వర్, జేసీ శుభం భన్సల్, ఆర్డీవో రామమోహన్ ఆసుపత్రిలోనే ఉండి క్షతగాత్రులకు మెరుగైన చికిత్స అందించేలా పర్యవేక్షిస్తున్నారు. ఆసుపత్రిలో పనిచేసే వైద్యులు అందరినీ హుటాహుటిన రప్పించారు.

**పార్కులోకి వదలడం వల్లే..** గతంలో బారికేడ్లను ఏర్పాటు చేసి, అక్కడ పరిస్థితిని అనుసరించి భక్తులను క్యూలైన్లలోకి వదిలేవారు. ఎన్నడూ లేని విధంగా బైరాగిపట్టెడ టోకెన్ల కేంద్రం వద్ద ఉన్న పార్కులోకి భక్తులను అనుమతించారు. మధ్యాహ్నం నుంచి అక్కడే కూర్చుని ఉండటంతో పలువురు అస్వస్థతకు గురయ్యారు. పార్కులో ఎక్కువ మంది ఉండటం.. వారంతా ఒక్కసారిగా వెలుపలికి వచ్చేందుకు గేటును తోయడంతో కిందపడిపోయారు. అదే తొక్కిసలాటకు దారితీసింది.

**సీసీ కెమెరాల పరిశీలన :** తోపులాటకు దారితీసిన కారణాలపై తితిదే అధికారులు భక్తుల నుంచి వివరాలు సేకరిస్తు న్నారు. కొందరు భక్తులు అనవసరంగా తోయడమే తొక్కిసలాటకు కారణమయిందా అనే కోణంలోనూ పరిశీలిస్తున్నారు. సీసీ కెమెరాలను పరిశీలించి ఘటనకు దారితీసిన పరిణామాలపై సమగ్ర నివేదిక తయారు చేయాలని భావిస్తున్నారు.

**హుటాహుటిన తిరుపతికి మంత్రులు :** క్షతగాత్రులకు సహాయ చర్యలు, వైద్యసేవలను పర్యవేక్షించేందుకు మంత్రులు వంగలపూడి అనిత, అనగాని సత్యప్రసాద్, సత్యకుమార్ యాదవ్ల బృందం తిరుపతికి బయల్దేరింది. దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి తితిదే ఉన్నతాధికారులతో మాట్లాడారు.

**తిరుపతి కలెక్టరేట్లో ప్రత్యేక కంట్రోల్ రూమ్**

తిరుపతిలో జరిగిన తొక్కిసలాటలో క్షతగాత్రుల వివరాలు, ఇతర సమాచారం కోసం కలెక్టరేట్లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశారు. 0877-2236007 నంబరును సంప్రదించాలని కలెక్టర్ వెంకటేశ్వర్ తెలిపారు.

**అధికారులపై సీఎం చంద్రబాబు ఆగ్రహం**

వైకుంఠద్వార దర్శనం టోకెన్ల కోసం పెద్ద సంఖ్యలో భక్తులొస్తారని తెలిసీ.. అందుకు తగ్గట్లు ఎందుకు ఏర్పాట్లు చేయలేదని అధికారులపై ముఖ్యమంత్రి చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. విధుల్లో అత్యంత అప్రమత్తంగా ఉండాల్సిన బాధ్యత లేదా అని నిలదీశారు. తిరుపతిలో జరిగిన తొక్కిసలాట ఘటనపై డీజీపీ, తితిదే ఈవో, తిరుపతి కలెక్టర్, ఎస్పీలతో బుధవారం ఆయన టెలికాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ ఘటన తనను తీవ్రంగా కలచివేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. ముందు జాగ్రత్త చర్యల్లో విఫలమైన అధికారులపై తీవ్ర అసంతృప్తి ప్రకటించారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, టోకెన్లు ఇచ్చే కౌంటర్ల నిర్వహణ, భద్రతను పునస్సమీక్షించాలని ఆదేశించారు. విశాఖపట్నంలో మంచి కార్యక్రమం పూర్తి చేసుకున్న సమయంలోనే ఇలాంటి విచారకర ఘటన జరగడం తీవ్రంగా బాధించిందన్నారు. క్షతగాత్రుల్ని పరామర్శించేందుకు గురువారం చంద్రబాబు తిరుపతి వెళ్లనున్నారు. ఘటన సమాచారం తెలిసినప్పటి నుంచి ఆయన తిరుపతి జిల్లా ఉన్నతాధికారులు, తితిదే అధికారులతో ఎప్పటికప్పుడు ఫోన్లో మాట్లాడుతూ పరిస్థితిని సమీక్షిస్తున్నారు. ఘటనాస్థలికి వెళ్లి క్షతగాత్రులకు మెరుగైన వైద్య చికిత్స అందించాలని అధికారుల్ని ఆదేశించారు.

**ఉన్నతస్థాయి దర్యాప్తు జరపాలి: పురందేశ్వరి**

తిరుపతిలో తొక్కిసలాటలో భక్తులు మృతి చెందడంపై భాజపా రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఉన్నతస్థాయి దర్యాప్తు జరిపి, బాధ్యతారాహిత్యంగా వ్యవహరించిన అందరిపైనా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## సంక్రాంతి కానుకలను రేషన్ కార్డు కలిగిన వారికి అందరికీ అందజేయాలి



**వేలూరు న్యూస్ :** సంక్రాంతి కానుకలను రేషన్ కార్డు కలిగిన వారందరికీ 100 శాతం అంద జేసే విధంగా చర్యలు తీసు కోవాలని కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మాజీ కార్పొరేటర్ కలెక్టర్ సుబ్బలక్ష్మి వద్ద వినతి పత్రం అందజేశారు గత సంవత్సరం సంక్రాంతి కానుకలను వేలూరు కార్పొరేషన్ లోని సైదాపేట ప్రాంతంలో 25% మాత్రమే అందజేశారని ప్రస్తుతం కూడా 25% మాత్రమే పంచ చీరలు వచ్చి ఉన్నాయని వీటివల్ల పలు రేషన్ దుకాణాల్లో తోపులాటలు జరిగే పరిస్థితి ఉందన్నారు సైదాపేట ప్రాంతంలో అధికంగా కూలి కార్మికులు ఉన్నందున కార్డు దారులందరికి కానుకలను అందజేసే విధంగా చొరవ చెప్పాలన్నారు అదేవిధంగా జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని రేషన్ కార్డుదారులందరికీ పంచ చీరలు అందజేయాలన్నారు వినతిపత్రం స్వీకరించిన కలెక్టర్ వీటిపై విచారణ జరిపి అందరికీ న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## పాలారు నదిపై బ్యారేజీ నిర్మాణం తగదు



**విల్లివాకం న్యూస్:** అమ్మ మక్కల్ మున్నేట్ర కళగం ప్రధాన కార్యదర్శి టిటివి దినకరన్ ప్రచురించిన ఎక్స్ సైట్ పోస్ట్లో, పాలారు నదిపై బ్యారేజీలు నిర్మించాలని ప్రయత్నించడం సుప్రీం కోర్టు ఆదేశాలకు విరుద్ధమన్నారు. తమిళనాడులోని ఉత్తరాది జిల్లాలను ఎడారి చేసే నిర్ణయాన్ని ఆంధ్రా ప్రభుత్వం విరమించుకోవాలి. నదికి అడ్డంగా ఆనకట్ట కట్టాలన్న గత ప్రభుత్వం మొండి విధానాన్ని చంద్రబాబు నాయుడు కొనసాగించడం శోచనీయం అన్నారు. దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు

1892లో మైసూరు-చెన్నై మధ్య కుదిరిన నీటి పంపిణీ ఒప్పందాన్ని ఉల్లంఘించడమే కాకుండా సుప్రీంకోర్టు తీర్పుకు విరుద్ధమన్నారు. అందువల్ల తమిళనాడులోని ఉత్తరాది జిల్లాల నీటి సరఫరాపై తీవ్ర ప్రభావం చూపే ఆనకట్టకు అడ్డంగా డ్యామ్ నిర్మించాలనే నిర్ణయాన్ని విరమించుకోవాలని చంద్రబాబు నాయుడును కోరుతున్నాను. పాలారు నదికి అడ్డంగా బ్యారేజీలు నిర్మిస్తామని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తేల్చిచెప్పినట్లు పత్రికల్లో వార్తలు వచ్చాయి.

## నిరసనకు దిగిన బిజెపి సభ్యుల అరెస్టు



**విల్లివాకం న్యూస్:** చెన్నైలోని అన్నా యూనివర్సిటీ విద్యార్థిని లైంగిక వేధింపుల సంఘటన తమిళనాడులో భారీ సంచలనం కలిగించింది. దీనికి సంబంధించిన జ్ఞానశేఖరన్ను అరెస్టు చేశారు. ముగ్గురు ఐపీఎస్ అధికారుల ప్రత్యేక దర్యాప్తు బృందంతో విచారణకు ఆదేశించబడింది. లైంగిక వేధింపుల ఘటనకు వ్యతిరేకంగా వివిధ రాజకీయ పార్టీలు కూడా నిరసన వ్యక్తం చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో అన్నా యూనివర్శిటీ విద్యార్థినిపై జరిగిన లైంగిక దాడి ఘటనను ఖండిస్తూ బీజేపీ బుధవారం మెరీనా బీచ్లో నిరసనకు దిగింది. అలాగే బీజేపీ సభ్యులు సచివాలయం వైపు ర్యాలీగా వెళ్లేందుకు ప్రయత్నించగా పోలీసులు బీజేపీ సభ్యులను అదుపులోకి తీసుకున్నారు. తమిళనాడు బీజేపీ అధ్యక్షుడు అన్నామలై తన ఎక్స్ సైట్ పోస్ట్లో ఈ విషయంలో బీజేపీ అరెస్టును ఖండించారు. అన్నా యూనివర్శిటీ విద్యార్థినిపై లైంగిక వేధింపుల కేసులో నిందితులపై డిఎంకె ప్రభుత్వ మెతక వైఖరిని ఖండించారు మరియు నిజాయితీతో కూడిన దర్యాప్తును డిమాండ్ చేశారు.

## వృద్ధులకు చీరలు పంపిణీ







**టీ నగర్ న్యూస్:** నూతన సంవత్సరం సందర్భంగా వృద్ధులకు చీరల పంపిణీ బుధవారం రాత్రి చేశారు. చెన్నై తీరువోట్టియూర్ అంబేద్కర్ నగర్ లో ఉన్న న్యూ హెబ్రోన్ చర్చ్ లో ప్రత్యేక కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి స్థానిక సంఘ కాపరి రెవరెండ్ తాతపూడి జాన్సన్ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా ఈసీఐ చర్చ్ పాస్టర్ రెవెన్యూ సిహెచ్ ముకుందరావు పాల్గొని యిర్మీయా 33:6 ఆధారంగా నేను దానికి ఆరోగ్యమును స్వస్థతను మరలా రప్పించెదను వాక్యమును బోధించారు. అనంతరం చర్చిలోని వృద్ధులకు చీరలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బ్రదర్ ప్రభుదాస్, ఎన్ సి సుమేష్ ఆదిత్య, సంఘ విశ్వాసులు, పలువురు పాల్గొన్నారు.

# కాటన్ అండ్ సిల్క్ ఫ్యాబ్-2025 కు స్పందన





**విల్లివాకం న్యూస్:** పొంగల్ పండుగ సందర్భంగా కాటన్ అండ్ సిల్క్ ఫ్యాబ్-2025 ఎగ్జిబిషన్ చెన్నై రాయపేట, వెస్ట్ కాటేజ్ రోడ్ లోని, వైఎంసిఏ గ్రౌండ్ లో ఏర్పాటయింది. దీనికి సందర్శకుల నుంచి అనూహ్య స్పందన లభిస్తోంది. భారతదేశం నలుమూలల నుండి 100 మాస్టర్ వీవర్స్ తయారు చేసిన జాతి, సాంప్రదాయ పట్టు, పత్తి చేనేత ఉత్పత్తుల యొక్క అద్భుతమైన ప్రదర్శనలో సిల్క్ చీరలు, సూట్స్, డ్రెస్ మెటీరియల్, స్టోల్స్, దుపట్టాలు, కుర్తాస్ కుర్తీస్, ప్యూర్, ప్రాపీటబుల్ సిల్క్, టస్సార్ సిల్క్, కాంతిపూర్ సిల్క్, ఒరిస్సా సంబల్‌పురి, ఇక్కత్ సిల్క్ చీరలు, బీహార్ టాస్సార్ సిల్క్ చీరలు, సూట్, స్టోల్స్, అస్సాం ముగా, ఏరి సిల్క్ చీరలు, కర్ణాటక క్రేప్ సిల్క్, జార్జెట్ సిల్క్, అరిని సిల్క్, ప్రింటెడ్ చీరలు, తమిళనాడు కాంచీపురం సిల్క్ చీరలు మరియు డిజైన్ చీరలు, ఆంధ్రప్రదేశ్ ధర్మవరం, ఉప్పాడ, గద్వాల్, మంగళగిరి, పోచంపల్లి చీరలు, ఉత్తరప్రదేశ్ మల్బరీ సిల్క్, జమ్దానీ, జమవార్ సిల్క్ చీరలు షిఫాన్ సిల్క్, మహారాష్ట్ర డిజైనర్ డ్రెస్ మెటీరియల్స్, ఛతీస్‌గఢ్ ఎక్స్‌క్లూజివ్ రా సిల్క్ చీరలు, కోసా సిల్క్, టాస్సర్ సూట్, దుప్పట్టా, మధ్యప్రదేశ్: మహేశ్వరి, సరీ సిల్క్. సూట్, పశ్చిమ బెంగాల్ బాలుచారి, ఢాకా మస్లీ, గిచా చీరలు, బోటిక్ చీరలు, కాంతా చీరలు, జోర్డోషి, జమ్మూ అండ్ కాశ్మీర్ చినన్ సిల్క్, టాడీ సిల్క్ ప్రింటెడ్ చీరలు, పష్మినా షాల్స్, సూట్, రాజస్థాన్ కోటా సిల్క్, హ్యాండ్ బ్లాక్ ప్రింట్ డ్రెస్ చీరలు, పంజాబ్ ఫుల్కారీ డ్రెస్ మరియు మరెన్నో ఉన్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ ప్రదర్శన ఉదయం 10.30 నుంచి రాత్రి 8.30 గంటల వరకు ఉంటుందని, అన్ని క్రెడిట్, డెబిట్ కార్డులు అంగీకరించబడతాయని అన్నారు. ఇందులో ప్రవేశం, పార్కింగ్ ఉచితమని అన్నారు. ఈ ప్రదర్శన ఈ నెల 13వ తేదీ వరకు కొనసాగుతుందని అన్నారు.

# కరాటే పోటీల్లో అవడి విద్యార్థుల ప్రదర్శన - 6 పతకాలు సాధన



**సెంగుడ్రం, న్యూస్:** ఉత్తరప్రదేశ్‌లో నిర్వహించిన దక్షిణాసియా కరాటే పోటీల్లో అవడిలోని “చేప అకాడమీ కరాటే ట్రైనింగ్ స్కూల్” విద్యార్థులు విజయం సాధించారు. ఈ పోటీల్లో చెన్నైకి చెందిన మాస్టర్లు డాక్టర్ ఎస్. రాజా మరియు డాక్టర్ ఎన్. సంగీత నేతృత్వంలో ముగ్గురు విద్యార్థులు కటా, కుమిటే విభాగాల్లో పాల్గొన్నారు. విజేతలుగా:షర్మిల ఒక బంగారు పతకం, ఒక కాంస్య పతకం,రియా ఒక రజత పతకం, ఒక కాంస్య పతకం,జీవేష్ ఒక రజత పతకం, ఒక కాంస్య పతకం సాధించారు.విజయంతో చెన్నైకి తిరిగి వచ్చిన విద్యార్థులకు, తల్లిదండ్రులు, మరియు తోటి కరాటే మాస్టర్లు ఘనస్వాగతం పలకడంతో పాటు అభినందనలు తెలిపారు.

# జమిలిపై భిన్నస్వరాలు

**ఢిల్లీ:** జమిలి ఎన్నికలపై రూపొందిన రెండు బిల్లుల పరిశీలనకు 39 మంది ఎంపీలతో ఏర్పాటైన ‘సంయుక్త పార్లమెంటరీ సంఘం’ (జేపీసీ) బుధవారం నిర్వహించిన తొలి సమావేశంలో భిన్నస్వరాలు వినిపించాయి. ఎన్డీయే కూటమి సభ్యులు ఈ విధానాన్ని సమర్థించగా విపక్షాలు పలు అభ్యంతరాలు వ్యక్తంచేశాయి. రాజ్యాంగ మౌలిక స్వరూపానికి, సమాఖ్యతత్వానికి జమిలి ఎన్నికలు విరుద్ధమని, ప్రజాస్వామ్య హక్కులను కాలరాయబోతున్నారని విపక్ష ఎంపీలు మండి పడ్డారు. జమిలి బిల్లు దేశానికి ప్రయోజనకరమని సమర్థించేందుకు భాజపా సభ్యులు ప్రయత్నిం చారు. భాజపా ఎంపీ, జేపీసీ ఛైర్మన్ పి.పి.చౌధరి అధ్యక్షత వహించిన ఈ సమావేశంలో న్యాయశాఖ అధికారులు- చట్ట నిబంధనలను వివరించారు. వివిధ ప్రతిపాదనల్లోని హేతుబద్ధతను ఎంపీలు ప్రశ్నించారు. ఒకేసారి ఎన్నికలన్నీ నిర్వహించడం వల్ల వ్యయం తగ్గిందని చెప్పడానికి ఏమైనా నిర్దిష్ట అంచనాలున్నాయా అని కాంగ్రెస్ ఎంపీ ప్రియాంకాగాంధీ సహా పలువురు సభ్యులు ప్రశ్నించారు.

**అసెంబ్లీల రద్దుపై వాదన సబబు కాదు**

ఒకే దేశం-ఒకే ఎన్నికలు అనే ప్రతిపాదన వల్ల అనేక రాష్ట్రాల శాసనసభలను వాటి పదవీకాలానికంటే ముందే రద్దు చేయాల్సి వస్తుందనే వాదనను భాజపా ఎంపీలు తిప్పికొట్టారు. ప్రజాభీష్టం మేరకే జమిలి ప్రతిపాదనను ప్రభుత్వం తీసుకువచ్చిందన్నారు. నిరంతరం ఎన్నికలు జరుగుతుండటం వల్ల అభివృద్ధి పనులకు విఘాతం కలగడమే కాకుండా ప్రజాధనం వృథా అవుతోందని చెప్పారు. ఈవీఎంలనైతే తారుమారుచేసే అవకాశం ఉందని, వాటి బదులు బ్యాలెట్ పద్ధతినే ప్రవేశపెట్టాలని వైకాపా ఎంపీ వి.విజయసాయిరెడ్డి సూచించారు.






# ఏఐఏడీఎంకే విద్యార్థి మండలి సమావేశంలో తీర్మానాలు



**అన్నానగర్ న్యూస్:** విప్లవ నాయకుడు డాక్టర్ ఎంజీఆర్ 108వ జయంతి ప్రత్యేక వేడుకలకు సంబంధించి వీరవనక దినోత్సవ బహిరంగ సభల నిర్వహణకు సంబంధించి చెన్నై రాయపేటలోని ప్రధాన కార్యాలయంలో ఏఐఏడీఎంకే విద్యార్థి సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బుధవారం జిల్లా కార్యదర్శుల సంప్రదింపుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో 11 తీర్మానాలను ఆమోదించారు. తమిళనాడులో హిందీని పూర్తిగా ధ్వంసం చేసి, మాతృభాష తమిళ భాషను కాపాడాలనే లక్ష్యంతో ఏఐఏడీఎంకే ప్రతి సంవత్సరం జనవరి 25న హిందీ భాషా వ్యతిరేఖం పోరాటంలో పాల్గొన్న అమరవీరుల వీర దినోత్సవాన్ని నిర్వహిస్తుంది. 1965. విషం తాగి, ఉరివేసుకుని, కాల్చి చంపి ప్రాణత్యాగం చేసిన అమరవీరులకు వీరోచిత నివాళులర్పిస్తూ జనవరి 25న రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థి సంఘం తరుపున ప్రత్యేక గౌరవ వందనం దినోత్సవాన్ని నిర్వహించాలని అన్నాడీఎంకే ప్రధాన కార్యదర్శి ఎడప్పాడి పళనిస్వామి ఆదేశించారు. హిందీని విధించడాన్ని ఎప్పటికీ అనుమతించబోమని ఈ సమావేశం నిర్ణయించింది.విప్లవ నాయకుడు ఎంజీఆర్, విప్లవ నాయకురాలు జయలలిత జన్మదిన వేడుకల సందర్భంగా క్లబ్ విద్యార్థి బృందం తరపున సంక్షేమ సహాయం అందించడంతోపాటు క్రీడా పోటీలు నిర్వహించారు. 2026లో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో సంఘం ప్రధాన కార్యదర్శి, గౌరవనీయులైన శాసనసభా ప్రతిపక్ష నేత, తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి శ్రీ ‘పురచ్చి తల్వైవర్ ఎడపాడి పలనిస్వామి స్టాలిన్ నేతృత్వంలోని విద్యా డిఎంకె ప్రభుత్వాన్ని ఓడించనున్నారు. ఏఐఏడీఎంకే విద్యార్థి జట్టులో పెద్ద సంఖ్యలో యువ తరాన్ని చేర్చుకుని సూలురాయ్ రికార్డు సృష్టించారు.తమిళనాడు పాఠశాల మరియు కళాశాల విద్యార్థుల రోజువారీ సమస్యలను పరిష్కరించడానికి ఏఐఏడీఎంకే విద్యార్థి బృందానికి రక్షణగా మద్దతు ఇవ్వడం. సోషల్ నెట్‌వర్కింగ్ సైట్‌ల ద్వారా ఎక్కువ మంది విద్యార్థులు మరియు యువతను అసోసియేషన్‌లో సభ్యులుగా ఉండేలా ప్రోత్సహించడం.చెన్నైలోని అన్నా యూనివర్శిటీకి చెందిన విద్యార్థినిపై యూనివర్శిటీ ప్రాంగణంలో లైంగిక వేధింపులకు పాల్పడిన ఘటన ఒక్క తమిళనాడునే కాదు యావత్ భారతదేశాన్ని కదిలించింది. యార్ అంద సర్ అనే నినాదంతో నిరసన వ్యక్తం చేస్తున్న ఏఐఏడీఎంకే విద్యార్థి సంఘం. ముఖ్యమంత్రి ఎం.కె.స్టాలిన్ నేతృత్వంలోని డిఎంకె ప్రభుత్వం ప్రజాస్వామిక పోరాటానికి అనుమతి ఇవ్వక పోవడాన్ని ఖండిస్తున్నాం.ముఖ్యమంత్రి ఎం. కె. స్టాలిన్ నేతృత్వంలోని డిఎంకె ప్రభుత్వం పాఠశాల మరియు కళాశాల క్యాంపస్‌లలో డ్రగ్స్ చెలామణిని నియంత్రించకపోవడాన్ని మేము ఖండిస్తున్నాము. ఆ విధంగా తీర్మానాలు ఆమోదించారు.









# చంద్రబాబు నిర్దేశించిన లక్ష్యాల సాధనకు కలసి పనిచేద్దాం

**విశాఖపట్నం** : ఆంధ్రప్రదేశ్ అవకాశాల గని. నిర్దేశించుకున్న లక్ష్యాల్ని సాధించే రాష్ట్రం. ఏపీ ప్రజల చిరకాల స్వప్నం ఇప్పుడు సాకారం అవుతోంది. రైల్వేజోన్ ఏర్పాటు వల్ల ఈ ప్రాంతంలో వ్యవసాయం, వ్యాపార కార్యకలాపాలు పెరుగుతాయి. పర్యాటక రంగానికి ఊతం లభిస్తుంది. స్థానిక ఆర్థికవ్యవస్థ పురోగతికి కొత్త ద్వారాలు తెరుచుకుంటాయి. ఆంధ్రప్రదేశ్‌ను ఆధునిక కాలపు పట్టణీకరణకు ఒక ఉదాహరణగా మారుస్తాం. అందులో భాగంగానే కృష్ణపట్నంలో క్రిస్ సిటీ పేరుతో స్మార్ట్ సిటీ నిర్మాణానికి శంకుస్థాపన చేశాం.

**ప్రధాని మోదీ** : నిన్నటి వరకు ఇబ్బందుల్లో ఉన్న అమరావతిని మోదీ ఆశీర్వాదంతో త్వరలోనే పూర్తి చేస్తాం. మోదీ శంకుస్థాపన చేసిన అమరావతిని.. దేశంలోనే ఉత్తమ నగరంగా నిర్మించి, ఆయన చేతుల మీదుగానే ప్రారంభింపజేస్తాం. ప్రధాని పోలవరం ప్రాజెక్టుకు ఉన్న అవరోధాలు తొలగించారు. రాష్ట్రంలో పెట్టుబడులు ఊపందుకున్నాయి. ఆంధ్రప్రదేశ్‌కు విశాఖపట్నం ఆర్థిక రాజధానిగా నిలుస్తుంది. 2047 నాటికి భారతదేశం ప్రపంచంలో మొదటి, రెండు స్థానాల్లో నిలుస్తుంది. ఇది మోదీతోనే సాధ్యం.

**ముఖ్యమంత్రి చంద్రబాబు** : ఆంధ్రప్రదేశ్‌లో అభివృద్ధికి అవకాశమే లేదని అనే స్థితి నుంచి అభివృద్ధి అంటే ఆంధ్ర అని చెప్పేలా ఆశాజ్యోతి ప్రధాని మోదీ, చంద్రబాబు నాయకత్వంలో పని చేస్తున్నాం. ఎన్డీయే కూటమిపై ప్రజలు పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకుం టున్నాం. ఐదేళ్ల అవినీతి అరాచక పాలనలో రాష్ట్రం అంధకారంలో కూరుకుపోయినప్పుడు ఎన్డీయే కూటమితో ఆంధ్రప్రదేశ్ ప్రజల ఆకాంక్షలు నిలబెడదామంటూ, అభివృద్ధి పథంలో రాష్ట్రాన్ని నడిపిద్దామంటూ.. ప్రధాని నరేంద్ర మోదీ అండగా వచ్చి నిలబడ్డారు.

ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబు సారథ్యంలోని ఎన్డీయే ప్రభుత్వం... 2047 నాటికి రాష్ట్ర ఆర్థికవ్యవస్థను 2.5 ట్రిలియన్ డాలర్లకు చేర్చాలని పెట్టుకున్న లక్ష్యాన్ని సాకారం చేసేందుకు కేంద్రం పూర్తిగా సహకరిస్తుందని ప్రధాని నరేంద్రమోదీ హామీ ఇచ్చారు. రాష్ట్రప్రభుత్వం రూపొందించిన స్వర్ణాంధ్ర-2047 లక్ష్యాన్ని చేరుకునేందుకు కేంద్రం భుజం కలిపి నడుస్తుందని భరోసా ఇచ్చారు. "సమృద్ధ, ఆధునిక ఆంధ్రప్రదేశ్ నిర్మాణానికి మేం కంకణబద్ధులమై ఉన్నాం" అని ఆయన ఉద్ఘాటించారు. ఏపీకి తమ ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యం ఇస్తోందని, రూ.లక్షల కోట్ల ప్రాజెక్టులు మంజూరు చేస్తున్నామని ఆయన





వెల్లడించారు. బుధవారం విశాఖపట్నంలోని ఏయూ ఇంజినీరింగ్ కాలేజి గ్రౌండ్స్‌లో లక్షల మంది హాజరైన భారీ బహిరంగసభ వేదికపై నుంచి... సుమారు రూ.2.08 లక్షల కోట్ల ప్రాజెక్టులకు ఆయన బటన్ నొక్కి వర్చువల్‌గా శంకుస్థాపన/ప్రారంభోత్సవం చేశారు.

అనకాపల్లి జిల్లాలోని పూడిమడకలో రూ.1.85 లక్షల కోట్లతో ఏర్పాటుచేయనున్న ఎన్‌టీపీసీ గ్రీన్ హైడ్రోజన్ హబ్, నక్కపల్లి వద్ద రూ.1,877 కోట్లతో ఏర్పాటుచేసే బల్క్‌డ్రగ్ పార్క్, తిరుపతి జిల్లా కృష్ణపట్నంలో రూ.2,193 కోట్లతో ఏర్పాటయ్యే క్రిస్ సిటీ, విశాఖలో దక్షిణకోస్తా రైల్వేజోన్ ప్రధాన కార్యాలయాల నిర్మాణ ప్రాజెక్టులతో పాటు, రాష్ట్రంలోని పలు జాతీయ రహదారులు, రైల్వే ప్రాజెక్టులకు ఆయన శంకుస్థాపన చేశారు. రూ.8,762 కోట్ల విలువైన పలు రోడ్డు, రైల్వే ప్రాజెక్టుల్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్, ముఖ్యమంత్రి చంద్రబాబు, కేంద్రమంత్రులు రామ్మోహన్ నాయుడు, శ్రీనివాసవర్మ, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి లోకేశ్, ఎంపీలు సీఎం రమేష్, శ్రీభరత్, పలువురు మంత్రులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

**ప్రసంగిస్తున్న ప్రధాని మోదీ** : "ఆంధ్రప్రజల ప్రేమాభిమానాలకు కృతజ్ఞతలు. మీపై నా అభిమానాన్ని చూపించేందుకు ఇప్పుడు అవకాశం లభించింది" అని ప్రధాని తెలుగులో ప్రసంగం ప్రారంభించారు. మొదట సింహాచలంలో కొలువైన వరాహ లక్ష్మీనరసింహస్వామికి ప్రమాణం చేశారు. "మీ అందరి ఆశీస్సులతో కేంద్రంలో 60 ఏళ్ల తర్వాత వరుసగా మూడోసారి మా ప్రభుత్వం ఏర్పడింది. మూడోసారి ప్రధానిగా బాధ్యతలు చేపట్టాక రాష్ట్రంలో నా తొలి అధికారిక పర్యటన ఇది. రోడ్‌షో సందర్భంగా మీ అపూర్వ స్వాగతం, ఆదరణ నన్ను కదిలించాయి" అని ప్రధాని పేర్కొన్నారు. ప్రధాని ప్రసంగాన్ని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు తెలుగులోకి అనువదించారు. ఇప్పుడు శంకుస్థాపన చేసిన ప్రాజెక్టులతో పారిశ్రామికరంగంలో ఏపీ కొత్త శిఖరాలను అందుకుంటుందని, పరిశ్రమల స్థాపనకు అత్యంత అనుకూలమైన వాతావరణం (ఎకోసిస్టమ్) అభివృద్ధి చెందుతుందని, తయారీ రంగానికి ఏపీ కేంద్రంగా ఆవిర్భవిస్తుందని ఆయన పేర్కొన్నారు. భవిష్యత్తులో వివిధ రంగాల్లో అందుబాటులోకి వచ్చే కొత్త సాంకేతికతలను అందిపుచ్చుకోవడంలో ఆంధ్రప్రదేశ్ ముందు వరుసలో ఉండాలని ఆయన అభిలషించారు.

**చంద్రబాబు లక్ష్యాల సాకారానికి సంపూర్ణ సహకారం**

'నా మిత్రుడు చంద్రబాబు' అంటూ ప్రధాని ప్రస్తావించారు. చంద్రబాబు ప్రసంగంలో అన్నీ సిక్సర్లే కొట్టారని చమత్కరించారు. "ఆయన ప్రసంగంలోని ప్రతి పదం వెనుక ఉన్న భావనను, స్ఫూర్తిని అర్థం చేసుకున్నాను. ఆయన నిర్దేశించిన లక్ష్యాలను మనందరం కలసి చేరుకుందాం. ఆ లక్ష్యాలన్నీ సాకారమైతే ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి పథంలో అగ్రస్థానానికి చేరుకుంటుంది. దేశం అభివృద్ధిలో కొత్త పుంతలు తొక్కుతుంది. వాటి సాకారానికి మా నుంచి పూర్తి సహకారం ఉంటుందని ఈ రాష్ట్రం, దేశ ప్రజలందరికీ హామీ ఇస్తున్నాను. ఆంధ్రప్రదేశ్‌ను అభివృద్ధి చేయడమే మా లక్ష్యం. ఇక్కడి ప్రజలకు సేవ చేయడం మా సంకల్పం. ఇక్కడి ప్రజలకు ఉన్న సృజనాత్మక దృక్పథం వల్ల ఐటీ, టెక్నాలజీలకు ఏపీ కేంద్రంగా మారింది. ఇప్పుడిప్పుడే అభివృద్ధి చెందుతున్న భవిష్యత్ టెక్నాలజీలనూ అందిపుచ్చుకుని, సారథ్యం వహించాలి. జాతీయ గ్రీన్ హైడ్రోజన్ మిషన్‌ను 2023లో ప్రారంభించాం. 2030 నాటికి 50 లక్షల టన్నుల గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి లక్ష్యం. దేశంలో తొలిదశలో ఏర్పాటు చేస్తున్న రెండు గ్రీన్ హైడ్రోజన్ హబ్‌లలో ఒకటి అనకాపల్లి దగ్గర వస్తోంది. దాంతో ఇక్కడ వేలసంఖ్యలో ఉద్యోగావకాశాలు వస్తాయి. తయారీ రంగానికి అనుకూలమైన వాతావరణం అభివృద్ధి చెందుతుంది. దేశంలోని మూడుచోట్ల బల్క్‌డ్రగ్ పార్కులు ఏర్పాటవుతుండగా... వాటిలో ఒకటి నక్కపల్లి దగ్గర వస్తోంది. దానిలో తయారీ, పరిశోధనలకు అవసరమైన అద్భుతమైన మౌలిక వసతుల్ని అభివృద్ధి చేస్తాం. పెట్టుబడుల్ని ఆకర్షించేందుకు, స్థానిక ఫార్మా రంగానికి అది ఉపయుక్తంగా ఉంటుంది" అని ప్రధాని పేర్కొన్నారు.

**ఆధునిక కాలపు పట్టణీకరణకు ఏపీని ఉదాహరణగా**

తమ ప్రభుత్వం పట్టణీకరణను అభివృద్ధికి అవకాశంగా చూస్తుందని ప్రధాని తెలిపారు. "ఆంధ్రప్రదేశ్‌ను ఆధునిక కాలపు పట్టణీకరణకు ఒక ఉదాహరణగా మారుస్తాం. అందులో భాగంగానే కృష్ణపట్నంలో క్రిస్ సిటీ పేరుతో స్మార్ట్ సిటీ నిర్మాణానికి శంకుస్థాపన చేశాం. చెన్నై-బెంగళూరు పారిశ్రామిక కారిడార్‌లో భాగంగా అభివృద్ధి చేసే ఆ సిటీలో రూ.వేలకోట్ల పెట్టుబడులు, లక్షల్లో ఉద్యోగాలు వస్తాయి. ఇప్పటికే శ్రీసిటీ రూపంలో మాన్యుఫ్యాక్చరింగ్ హబ్ వల్ల చేకూరే ప్రయోజనాలు ఏపీకి అందుతున్నాయి. పారిశ్రామిక, తయారీ రంగాల్లో దేశంలోని అగ్రగామి రాష్ట్రాల్లో ఏపీ ఉండాలి. తయారీ రంగాన్ని ప్రోత్సహించేందుకు మా ప్రభుత్వం ఉత్పత్తి ఆధారిత ప్రోత్సాహకాలు (పీఎల్ఐ) లాంటి పథకాల్ని అమలుచేస్తోంది. దానివల్లే మొబైల్ ఫోన్ల తయారీలో దేశం ముందంజలో ఉంది" అని తెలిపారు.

**రైల్వేజోన్‌తో ఏపీ అభివృద్ధి** : విశాఖ కేంద్రంగా ప్రత్యేక రైల్వేజోన్ ఏర్పాటుచేయడం ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి చాలా కీలకమని ప్రధాని పేర్కొన్నారు. ఇప్పుడు శంకుస్థాపన చేసిన ప్రాజెక్టులతో రాష్ట్రంలో రైలు, రోడ్డు మార్గాల అనుసంధానం పెరుగుతుంది. ఇప్పటికే రైల్వే లైన్లు నూరుశాతం విద్యుదీకరణ జరిగిన రాష్ట్రాల్లో ఏపీ ఉంది. రాష్ట్రంలో 70కి పైగా రైల్వేస్టేషన్లను అమృత్‌భారత్ పథకంలో అభివృద్ధి చేస్తున్నాం. సులభతర ప్రయాణానికి వీలుగా ఏడు వందేభారత్, అమృతభారత్ రైళ్లు నడుపుతున్నాం. ఏపీలో మౌలిక వసతుల విప్లవానికి ఇది దారితీస్తుంది. మెరుగైన సౌకర్యాలు, అనుసంధానం వల్ల రాష్ట్ర ముఖచిత్రం మారిపోతుంది. సులభతర జీవనం, సులభతర వాణిజ్యానికి ఊతం లభిస్తుంది. ఆంధ్రప్రదేశ్ నిర్దేశించుకున్న 2.5 ట్రిలియన్ల ఆర్థికవ్యవస్థ సాధనకు ఇది పునాదిగా నిలుస్తుంది. విశాఖతో పాటు, ఏపీలోని తీర ప్రాంతాలు కొన్ని శతాబ్దాలుగా సముద్ర వాణిజ్యానికి ముఖద్వారాలు. ఇకపైనా కీలక భూమిక నిర్వహిస్తాయి. సముద్ర వాణిజ్య అవకాశాల్ని పూర్తిస్థాయిలో వినియోగించుకునేందుకు 'బ్లూ ఎకానమీ పాలసీ'ని మిషన్ మోడ్‌లో అమలు చేస్తున్నాం. అందులోభాగంగానే విశాఖలోని ఫిషింగ్ హార్బర్‌ని ఆధునికీకరిస్తున్నాం. దీనివల్ల చేపల వేటపై ఆధారపడి జీవనం సాగించే మత్స్యకార సోదర, సోదరీమణులకు ఆదాయం పెరుగుతుంది. మత్స్యకారులకు కిసాన్ క్రెడిట్ కార్డులు ఇస్తున్నాం. వారి భద్రతకు చర్యలు తీసుకుంటున్నాం" అని తెలిపారు. దేశంలోని ప్రతి రంగంలో సమ్మిళిత, సమగ్ర అభివృద్ధి జరగాలని, అప్పుడే అభివృద్ధి ఫలాలు అన్ని వర్గాలకూ అందుతాయని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో ఇంకా.. మంత్రులు వంగలపూడి అనిత, సత్యకుమార్ యాదవ్, గొట్టిపాటి రవికుమార్, టీజీ భరత్, భాజపా రాష్ట్ర అధ్యక్షురాలు, ఎంపీ పురందేశ్వరి, ఎమ్మెల్యే విజయకుమార్ పాల్గొన్నారు.

## రోబోట్‌తో శస్త్రచికిత్స: ప్రశాంత్ హాస్పిటల్ తొలి అడుగు

సెంగుడ్రం న్యూస్: చెన్నైలోని ప్రముఖ మల్టీడిసిప్లినరీ వైద్య కేంద్రం ప్రశాంత్ హాస్పిటల్ వెళచ్చేరి బ్రాంచ్‌ను శస్త్రచికిత్సల కోసం పూర్తిగా టెక్నాలజీ ఆధారిత కేంద్రంగా అభివృద్ధి చేసింది. ఈ ప్రయత్నంలో SSI మంత్ర 3 రోబోట్, టెలిసర్జరీ మరియు టెలిప్రొసీజర్ సామర్థ్యాలతో కూడిన అత్యాధునిక రోబోటిక్ సిస్టమ్‌ను నగరానికి పరిచయం చేసింది. ఈ సాంకేతిక పరిజ్ఞానం ద్వారా రోగులకు సకాలంలో, ఖర్చు తక్కువగా, మరియు ఖచ్చితమైన శస్త్రచికిత్సల సౌకర్యాన్ని అందించడం లక్ష్యంగా ఉంది. ఇది యూరాలజీ, గైనకాలజీ, గ్యాస్ట్రో ఎంటరాలజీ, జనరల్ సర్జరీ, మరియు కార్డియాక్ సర్జరీ వంటి వివిధ రంగాల్లో శస్త్రచికిత్సలకు




అనువుగా ఉంటుంది.

ప్రశాంత్ హాస్పిటల్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డా. ప్రశాంత్ కృష్ణ మరియు మంత్రా సర్జికల్ రోబోటిక్స్ సౌత్ ఏషియా బిజినెస్ డెవలప్‌మెంట్ వైస్ ప్రెసిడెంట్ రోహిత్ గుప్తా ఈ కార్యక్రమంలో పాల్గొని టెక్నాలజీ పరిజ్ఞానాన్ని ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చినందుకు హర్షం వ్యక్తం చేశారు.

